ఎస్మా ప్రయోగం తగదు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం : తమ డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని ఖండిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు అన్నారు. తక్షణమే జివో 2 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య మార్గంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం ఆది నుంచి ఏదో ఒక రూపంలో బెదిరించే ప్రయత్నం చేస్తూ వచ్చిందన్నారు. సమ్మె ప్రారంభంలో అంగన్వాడీల సేవలకు ప్రాధాన్యమే లేనట్లు మాట్లాడిన ప్రభుత్వం ఇప్పుడెలా ఎస్మా చట్టం ప్రయోగిస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకుని అంగన్వాడీలను చర్చలకు పిలవాలని, లేని పక్షంలో తదుపరి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కామేశ్వరరావు అన్నారు.

వృద్ధుల కళ్ళల్లో ఆనందం కోసమే పింఛన్ల పెంపు

విశాలాంధ్ర-మెరకముడిదాం: అవ్వతాతల ఆనందం కోసం ఈ పింఛన్ల పెంపు కార్యక్రమం జరిగిందని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరిపూరి రమణ రాజు అన్నారు. శనివారం కొండాలావేరు పంచాయతీలో ఈ పింఛన్ల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బీదవాడు ఈ రాష్ట్రంలో ఆనందంగా ఉన్నాడంటే జగనన్న ప్రవేశ పెట్టినటువంటి సంక్షేమ పథకాలు లబ్దే అని ఆయన అన్నారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన చారిత్రక అవసరం ఉందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హామీలు ఇచ్చి తుంగలో తొక్కారని మరోసారి నమ్మి మాసపోవద్దని ప్రజలకి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళావతి పంచాయతీ కార్యదర్శి మురళి గ్రామపెద్దలు, వాలంటీర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు శ్రీఅయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈనెల 22వ తేదీన అయోధ్యలో రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఎస్.కోట పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నుండి పెద్ద ఎత్తున మహిళా భక్తులు కోలాట ప్రదర్శన.. శ్రీరాముల వారి రథంతో ఎస్.కోట పట్టణంలోని చిన్న వేమల వీధి, గవర వీధి, మొండి వీధి, గౌరీ శంకర్ కాలనీ, ముస్లిం వీధిలలో రామ భక్తులు, హిందూ కుటుంబాల వారికి అయోధ్య బాల రాముని స్పర్శతో తయారైన అక్షింతలు, ఆలయ ప్రతిమ ప్రసాదాన్ని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామభక్తులు డి.సూర్యారావు, డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి తదితరులు మాట్లాడుతూ ఈ నెల 22న ప్రతి కుటుంబం తమ దగ్గరలో ఉన్న ఆలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించాలని సూచించారు. 22వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని టీవీలు ద్వారా తిలకించమని, అలాగే అదే రోజు సాయంత్రం 6 గంటలకు ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారు. కాగా అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో రామభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సరైంది కాదు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై యస్మా చట్టం ప్రయోగించడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని 26 రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కారం చేయకుండా వారిపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం చేయమని అనేకసార్లు, అనేక విధాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన స్పందించలేదన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలే తప్ప ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందన్నారు. అంగన్వాడీల పై యస్మ చట్టం తీసుకురావడం అనేది కేవలం ఈ ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. దీనిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేసి ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలే అడుగుతున్నాం... గొంతెమ్మ కోర్కెలు కాదు

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బారాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకి ఇచ్చిన హామీలే అమలు చేయాలని అడుగుతున్నాం కానీ గొంతెమ్మ కోర్కెలు ఏమీ లేవని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ళ సుబ్బారాయుడు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో మున్సిపల్ కార్మికుల సమ్మె శనివారం 3 వ రోజున విజయనగరం స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ దగ్గర నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా సుబ్బారాయుడు మీడియాలో మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కారం చేస్తానని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒడ్డు చేరాక తెప్ప తగలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకి, పనికిమాలిన సలహాలు ఇస్తున్న సలహాదారులకి లక్షల్లో జీతాలు ఇస్తున్న ముఖ్యమంత్రికి పారిశుధ్య కార్మికులకి 26 వేలు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. అందుకే హామీలు అమలు చేసేవరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కొనసగిస్తామనీ అన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం ఎఐటియుసితో కలిసి ఇతర కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వ పెద్దలు రెండు దఫాలుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు పోనందున జనవరి 6 నుండి చేయాల్సిన సమ్మె జనవరి 3 నుండే సమ్మెలోకి పోతున్నామన్నారు. కరోనాను లెక్కచేయకుండా పనిచేసి మరణించిన కార్మికులకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. 2014 సం, కంటే ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా 10,400 మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు,35 వేల మంది ఉన్న మున్సిపల్ కార్మికులకు మాత్రం ద్రోహం చేశారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకొని మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, భారత దేశంలో ఒక్క కుటుంబం జీవించాలంటే 26 వేలు అవసరం అని ప్రభుత్వ లెక్కలు చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం చాలీచాలని వేతనాలు ఇస్తున్నారన్నారు,మున్సిపల్ ఇంజనీరింగ్,పారిశుద్ధ్య కార్మికులు అని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, హాస్పిటల్స్, స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్స్, సెక్యూరిటీ గార్డులకి కేవలం 6 వేలు నుంచి 10 వేలు మాత్రమే వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేపిస్తున్నారన్నరనీ మండిపడ్డారు. ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు, 62 సం,లు పూర్తి అయిన, అనారోగ్యం పాలైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు, లేదంటే ఈ సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్. రంగరాజు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. స్రవంతి, , యూనియన్ ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్, తుపాకుల శ్రీను, కళ్యాణం శ్రీను, దలాయ శ్రీను, మున్సిపల్ కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్

ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర

విశాలాంధ్ర-భోగాపురం: 2047నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ప్రధాని మోడి లక్ష్యమని, కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ అన్నారు. భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో అన్ని రంగాల్లో మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి చెందిన భారత్‌గా దేశాన్ని నిలబెట్టడం ప్రధాని మోడి ఆశయమని పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథాన నడిపించడమే తమ లక్ష్యమని ప్రధాని జాతికి హామీ ఇచ్చారని అన్నారు. మనకు కావాల్సిన వస్తువులను మనమే పూర్తిగా ఉత్పత్తి చేసుకొని దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, అర్హులందరికీ శతశాతం వర్తింపజేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ తొమ్మిదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఇందులో భాగంగా ప్రజలకు వివరించడం జరుగుతోందని చెప్పారు. ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా, విశ్వకర్మయోజన, ఉజ్వల్ భారత్, పిఎం కిసాన్, నిక్షయ యోజన తదితర పథకాలను మంత్రి వివరించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, జిల్లాలో నవంబరు 22 నుంచి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభించామని చెప్పారు. మొత్తం 775 గ్రామాలకు గానూ ఇప్పటివరకు 475 గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తి అయ్యిందని తెలిపారు. ఉజ్వల పథకంలో జిల్లాలో సుమారు లక్షమంది లబ్దిదారులు ఉన్నారని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమం జోరుగు జరుగుతోందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని జెసి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ తదితరులు మాట్లాడారు. ముందుగా గ్రామస్తులచేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాని మోడి సందేశాన్ని వినిపించారు. కేంద్రప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. లబ్దిదారులతో మమేకం అయ్యారు. తమకు జరిగిన మేలును పలువురు లబ్దిదారులు మంత్రికి వివరించారు. ప్రాంగణంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, ఎపిజివిబి బ్యాంకు, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, జలజీవన్ మిషన్, మహిళా శిశు సంక్షేమం, సర్వే శాఖ, వైద్యారోగ్యశాఖ, ఆధార్ కేంద్రాలను కేంద్రమంత్రి తిలకించారు. లబ్దిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డులను, ఉజ్వల గ్యాస్ కనక్షన్లు, నిక్షయ భారత్ పథకం కింద పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అమర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద ఉన్న అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను పాఠశాల డైరెక్టర్ వి ఇందుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అందమైన రంగవల్లిలతో పాఠశాల ప్రాంగణమంతా చక్కగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి ఇందుమతి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే పండగల యొక్క ఆవశ్యకతను తెలిపేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు ఇటువంటి సంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వి పోలేశ్వరరావు, ఉప ప్రధానోపాధ్యాయురాలు ఏ శారద, ఉపాధ్యాయులు శిరీష, సిహెచ్ దేవి, జి అనూష, ఎస్ కృష్ణవేణి, డి సుజాత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ జాతర తేదీలు ఖరారు

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం గ్రామంలో వేంచేసి యున్న గ్రామ దేవత కనకదుర్గ అమ్మ వారి 60వ పండగ ఉత్సవాలు మార్చి 25, 26, 27 తేదీలులో నిర్వహించనున్నట్లు అలాగే మార్చి24 ఆదివారం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కందుల రఘుబాబు శనివారం గ్రామ పెద్దలు, ప్రజలు తో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేయారు. అలాగే పండగ మూడు రోజులు నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్ణయం, పండగ నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

జీవో 512 రద్దు చెయ్యాలి

లోక్‌సత్తా డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో చిన్న, సన్నకారు, పేద, దళిత భూముల కబ్జాలకు అవకాశం ఇచ్చే జీవో నెంబర్.512 ను రద్దు చెయ్యాలని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఈరోజు ఆయన స్థానిక సంగ వీధిలో ఉన్న డాక్టర్ బిఆర్. అంబేడ్కర్ విగ్రహానికి ఈ జీవో రద్దు చెయ్యాలని వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండే రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రెవెన్యూ కబంద హస్తాల్లో రైతుల జీవితాలను పెట్టి నాశనం చేసేలా వ్యవహరిస్తోంది అన్నారు. కొత్త భూ హక్కు చట్టం చాలా ప్రమాదమని, ఆంధ్ర ప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27, 2023 ని అక్టోబర్ 31న ప్రభుత్వం తెచ్చిందని, ఈ చట్టం ప్రకారం ఇద్దరు రైతులకు స్థిరాస్థి విషయంలో వివాదాలు ఏర్పడినపుడు సివిల్ కోర్టులకు వెళ్లకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసే రెవెన్యూ ట్రిబ్యునల్ కి వెళ్ళి న్యాయం పొందాలని చట్టం చేసిందని, రైతుల భూ తగాదాల్లో ఇరు పక్షాల వాదనలు న్యాయవాదుల సమక్షంలో విచారణ చేపట్టి తీర్పు ఇచ్చే కోర్టులను కాదని అధికార పార్టీ కనుసన్నల్లోనే నియామకాలు జరిగే రెవెన్యూ ట్రిబ్యునల్ లో న్యాయం ఎలా సాధ్యమని అన్నారు. జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులు అన్నీ కలిపి రాష్ట్రంలో 503 కోర్టులు ఉంటే, వాటిని కాదని 26 ట్రిబ్యునల్ లు ఏమి న్యాయం చేస్తాయని అన్నారు. వాస్తవాలు తెలుసుకున్న న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తున్నారని, ఈ చట్టం ద్వారా రెవెన్యూలో అంతులేని అవినీతి పెరిగిపోతుందని, ప్రభుత్వం వెంటనే ఆంధ్ర ప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తుమరాడ గంగాధర్, స్పోర్ట్స్ రిక్రియేషన్ క్లబ్ శెక్రటరి సిరిపురపు ప్రసాద్, దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు బిగులు బాలరాజు పాల్గొన్నారు.

అంగన్ వాడీలు శనివారం నుండి 24గంటలు నిరవధిక నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-బెలగాం: అంగన్వాడి వర్కర్స్ &హెల్పర్స్ యూనియన్ సమ్మెలో భాగంగా 26వ రోజు శనివారం పార్వతీపురం మన్యం జిల్లా అంగన్వాడి జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు పూడి సరళకుమారి, గంటా జ్యోతి, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, పట్టణ నాయకులు బొత్స లక్ష్మి ఆధ్వర్యంలో పార్వతీపురం కలెక్టర్ కార్యాలయం వద్ద 24గంటల నిరవదిక నిరాహార దీక్షలు ప్రారంబించారు. దీక్షకు మద్దతుగా ఎపి స్టేట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ జెఎసి నాయకులు బివి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఎస్మాలు ప్రయోగించినా అంగన్వాడీల జీతాలు పెంచే వరకు సమ్మే కొనసాగుతుందన్నారు. మా సమస్యలు పరిష్కరించాలని నినాదాలు ఇస్తు నిరశన తెలుపుతు సమ్మె కొనసాగించారు. అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని, కనీస వేతనం ఇవ్వాలని, యాప్ ల పేరుతో పని భారాన్ని రద్దు చేయాలని, నినాదాలు ఇస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్సి పాకల సన్యాసిరావు పాట పాడి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్లు మర్రాపు అలివేలు, సాలూరు గౌరీమణి, పార్వతీపురం 7 సెక్టార్లు, కొమరాడ, గరుగుబిల్లి మండలాల 9 సెక్టార్ల వెరశి 16 సెక్టార్ల అంగన్వాడీలు పాల్గొన్నారు.

విజయవంతంగా ఐటిఐ విద్యార్థికి శత్ర చికిత్స

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిఐ చదువుతున్న విద్యార్థి జామి. శివాజీ కొయ్య కొండవలస గ్రామం, బొబ్బిలి మండలం, గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ సీతంపేట ఏరియా ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం జాయిన్ కాగా వైద్య అధికారులు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి శివాజీకి పేగువరపు వ్యాధితో అనారోగ్యానికి గురి అయ్యాడని నిర్ధారించుకొని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్య అధికారుల బృందం విద్యార్థి శివాజీకి శనివారం విజయవంతంగా శత్రసికిత్సపూర్తి చేశారు. శివాజీ పూర్తిస్థాయిలో ఆరోగ్యంతో కోలుకునే విధంగా వైద్య సేవలు అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డివి శ్రీనివాస్, డాక్టర్ సీతారామయ్య, అనాలసిస్ట్ డాక్టర్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-బెలగాం : గుర్తు తెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసు కుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ దాటిన తరువాత సివిని గ్రామం మధ్యలో రాయగడ వైపు వెళ్లే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడన్న సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించి మార్చ్యురీలో భద్రపరచినట్లు తెలిపారు. మృతుడు వయస్సు 40-42సం.ల మధ్య ఉంటుందని మృతుడు క్రీం కలర్ షర్టు నలుపు రంగు ఫాంట్ దరించాడని, ఛామనఛాయ రంగు కలిగి, అయిదున్నర అడుగులు పొడవు ఉంటాడని, చిన్నగా పండింటువంటి గెడ్డం, హాఫ్ ఇంచి జుట్టు ఉందని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పార్వతీపురం జీఆర్పీ పోలీసులను సంప్రదించవలసినదిగా కోరారు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రత్నరాజు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దిశా ఎస్సై లావణ్య అన్నారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు,దిశా డిఎస్పీ ఎస్. ఆర్. హర్షిత ఉత్తర్వులతో పాలకొండ జూనియర్ కళాశాలను, హెడ్ కానిస్టేబుల్ లావణ్య పార్వతీపురం పట్టణం లోని కెనారా బ్యాంకు ను సందర్శించి విద్యార్థిని,విద్యార్థులకు మహిళలకు, ప్రజలకు దిశా యాప్ ,మహిళలకి ఉపయోగపడే చట్టాలు గురించి మరియు సైబర్ నేరాలు మీద అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు సాంకేతికంగా అవగాహన కలిగి ఉండాలని అజ్ఞాత వ్యక్తుల నుండి వచ్చే సంక్షిప్త సమాచారాలు, మెయిల్స్ లలోని లింకులను ఓపెన్ చేయకుండా తిరస్కరించాలని,పొరపాటున లింక్ లను క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలో నగదు మొత్తం మాయం అయ్యే ప్రమాదం ఉందనీ,అపరచిత వ్యక్తులకు ఎటిఎం ,పిన్ నెంబర్ ఓటిపి వంటి వివారలు ఇవ్వరాదని, యాప్ ల ద్వారా లోన్ ఇస్తామని ఫోన్ చేసిన వారి మాటలను తీసుకోకూడదు. వాటి వెనక ప్రమాదం ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు.ముఖ్యంగా సైబర్ క్రైమ్ బారిన పడిన భాదితులే కాకుండా భాదితుల బందువులు లేదా తెలిసిన వారు కూడా మౌనం వీడి మోసపోయాం అని గ్రహించిన తక్షణమే సైబర్ హెల్ప్ లైన్ 1930 కు గాని సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ కు వెంటనే తెలిపి సహాయం పొందాలని మరియు పండగ వాతావరణం దృష్ట్యా దొంగతనాలు, పిక్ పాకెట్ నేరాలు వంటివాటికి ఆస్కారం లేకుండా అవగాహనా ఏర్పర్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు.

కొనసాగుతున్న అంగన్వాడీ సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర-సీతానగరం : సమస్యల పరిష్కారం కోరుతూగత 26రోజులు గా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె శనివారం కూడా నిర్వహిం చారు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని, అరకొర వేతనాలతో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా సమ్మె శిబిరాన్ని ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న గర్భాపు ఉదయభాను సందర్శించి సమ్మెకు మద్దతు పలికారు. సత్వరమే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఆయన సమ్మె వద్ద ఏర్పాటుచేసిన హుండీలో వేయిరూపాయలను వేయడంతో పాటు వారందరికీ టాటా గ్లూకోస్ పంపిణీ చేశారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యేగా ఒకఅవకాశం ఇవ్వా లని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు గంట జ్యోతి, వెన్నెల రామలక్ష్మి,మండల నాయకులు మడక సత్యవతి, పి.యశోద వంగపండులక్ష్మి, శైలజ మరిశర్ల సునీత, పి సత్యవతి, రెడ్డి రామలక్ష్మి, ఎం సునీత,పుణ్యవతి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్మాకు భయపడేది లేదు

రాష్ట్రప్రభుత్వము అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మెను అణచివేయడానికి ఎస్మాచట్టం అమలు చేస్తున్నట్లు శనివారం జీఓ నెంబరు 2ను జారీచేసిన తాము మాత్రం సమ్మె విరమించేది లేదని అంగన్వాడీ నాయకులు గంట జ్యోతి,రామలక్ష్మి, శైలజ , సత్యవతి తదితరులు తెలిపారు. తమ న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు సమ్మె విరమించేది లేదని, తక్షణమే ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

వంద మద్యం బాటిళ్లు పట్టివేత

ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ గ్రామంవద్ద వంద మద్యం బాటిళ్లు, టివియస్ ఎక్సెల్ వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. రాజేష్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా బలిజపేట మండలంలోని మురగడాం గ్రామానికి చెందిన ఎస్ కృష్ణమూర్తి వంద మద్యం బాటిళ్లను (180ఎం ఎల్) తన ఎక్సెల్ వాహనంపై తీసుకొని వెళ్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామన్నారు. బెల్టు షాపులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా అన్ని గ్రామాల్లో గ్రా మ పాటలు పెట్టి మద్యా న్ని విచ్చల విడిగా అమ్మడం సర్వత్రా కనిపిస్తుంది. సివిల్ పోలీసులతో పాటు ఎక్సైజ్ అధికారులు కూడా పెద్ద ఎత్తున దాడులు చేస్తే మంచిదని ప్రజలు అంటున్నారు. మరోవైపు మండలంలోని వైన్ షాపులు వారే పెద్దఎత్తున అదనపు డబ్బులు తీసుకొని బెల్ట్ షాపులకు మద్యం బాటిళ్లు అమ్మకాలు చేస్తున్నట్లు సర్వత్రా ప్రజలంతా చెప్పుకోవడం గమనార్హం.

ఆశా కార్యకర్త నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పాలకొండ: జిల్లాలోని అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఖాళీగా ఉన్న ఒక ఆశా వర్కర్ పోస్ట్ భర్తీకి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొండ మండలం అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంపిలి గ్రామ సచివాలయ పరిధిలో ఆశా కార్యకర్తగా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆశ వర్కర్లు తప్పనిసరిగా సంబంధిత గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామీణ ప్రాంతంలో స్థానికంగా నివసించి ఉండాలని, వయస్సు 25 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాల లోపు కలిగి ఉండాలన్నారు. వివాహితులు, వితంతువులు, విడాకులు తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య, సంక్షేమ, పారిశుధ్య, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం వంటి సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి / ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చెంది ఉండాలన్నారు. స్థానికత తెలిపే ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, బిపిఎల్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు సమర్పించాలని అన్నారు. పై అర్హతలు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను జనవరి 12వ తేదీ సాయంత్రం గం.5 గంటల లోపు దరఖాస్తుతో పాటు విద్యార్హతల నకలను సంబంధిత అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి నేరుగా అందజేయాలని తెలిపారు.

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో దాడులు

-నాటుసారా, బెల్లపు ఊట ధ్వంసం - నలుగురిపై కేసు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఆంధ్రా ఒడిషా రాష్ట్ర సరిహద్దుల్లో కొమరాడ మండలం సీసాడవలస, సంకేసు, బట్టిమొగ వలస గ్రామల సమీపంలో అటవీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నాటు సారా తయారీ చేస్తున్నా రన్న సమచారం మేరకు ఆకస్మికంగా దాడులు చేసి 7500 లీటర్ల నాటుసారా తయారుచేసే బెల్లపు ఊట,90 లీటర్ల నాటు సారా, వంట పాత్రలు ధ్వంసం చేసి కొమరాడ మండలం సీసాడ వలస, బట్టిమొగవలస గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐల వి వి రమణ, మరియు సిబ్బంది శ్రీనివాస్, సత్యన్నారాయణ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐ లో ఉచిత శిక్షణలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-సీతంపేట: ప్రభుత్వ ఐటిఐ లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి సారథ్యంలో స్కిల్ హబ్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం ద్వారా ఉచిత స్వల్పకాలిక శిక్షణ కోర్సుల్లో అర్హులైనటువంటి అభ్యర్థులు తేదీ 12/01/ 2024 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఎం గోపాలకృష్ణ మరియు డీఎస్డీవో సాయికుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఉచిత శిక్షణ కోర్సులు వివరాలు ఏసీ మెకానిక్ విద్యార్హత 10 పాస్ కుట్టు మిషన్ ఆపరేటర్ ఎనిమిది పాస్ డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 10 పాసు ఫోర్ వీలర్ మరియు టు వీలర్ టెక్నీషియన్ 10 పాసు అయినటువంటి అర్హులైన అభ్యర్థులు పూర్తి బయోడేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు,2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ మరియు బ్యాంక్ అకౌంట్ తో దరఖాస్తు చేసుకుని, హాజరు అవ్వాలన్నారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్-7993795796 సంప్రదించాలన్నారు.

బక్కుపేటలో అయోధ్యరామాలయ ప్రతిష్టపై ఆధ్యాత్మిక కార్యక్రమం



విశాలాంధ్ర-సీతానగరం: ఈనెల 22న అయోధ్యలో రామాలయ ప్రతిష్టకోసం భారతదేశ ప్రజలతోపాటు భక్తులు, ప్రపంచంలోని హిందూ మతస్తులు ఎదురు చూస్తున్నారని ఆధ్యాత్మిక ప్రవచనకర్త కుదుకుల్ల సూర్యనారాయణ (సూర్యంపంతులు) తెలిపారు.శనివారం మండలంలోని బక్కుపేట గ్రామంలో శ్రీరామమందిరంవద్ద అయోధ్య రామాలయం ప్రతిష్ట చేయనున్న సంధర్భంగా దీనిపై ఆయన వివరించారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలో కూడా రామాయణం అంటే అందరికీ ఎంతో ఇష్టమని, రాముడు జన్మించిన అయోధ్య విశిష్టత అర్థంను వివరించారు. ధనుర్మాసంలో ప్రతీరోజు ప్రజల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించేందుకు ప్రవచనాలు చెప్పడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో గ్రామానికి చెందిన గొట్టాపు అప్పారావు, చుక్క సూర్యనారాయణ,తేలు అప్పారావు, చుక్క కిరణ్, చుక్క ఉదయ్, బక్కు వెంకట నాయుడు, తిరుపతిరావు, పెదిరెడ్ల ప్రభాకరరావులతోపాటు గ్రామానికి చెందిన మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధగా విన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయింత్రం కణపాక యూత్ హాస్టల్‌లో ఘనంగా జరిగింది .నూతన కార్యవర్గాన్ని(2024) ముఖ్యఅతిథి, ఇన్స్ లేషన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్-102 గవర్నర్ జామి నారాయణస్వామి ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడుగా తాడ్డి ఆదినారా యణ, కార్యదర్శిగా ఐ.వి.ప్రసాదరావు, కోశాధికారిగా అర్.సి.హెచ్.అప్పలనాయుడు, తదితర కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్-102 గవర్నర్ జామి నారాయణస్వామి మాట్లాడుతూ పాత కార్యవర్గానికి,నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ,ఎవరివిధులు ఎలా నిర్వహించాలి, క్లబ్బులను అభివృద్ధి పథంలో సమాజానికి ఆదర్శంగా నడిపించాలని, మరెన్ని నూతన వాకర్స్ క్లబ్బులను స్థాపించేటట్లు ప్రతీ సభ్యుడు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యమానికి విశిష్ఠ అతిధులుగా హాజరైన వాకర్స్ ఇంటర్నేషనల్ రీజియన్ కౌన్సిలర్ పి.జి.గుప్త,మాజీ గవర్నర్ కర్రోతు సత్యం,42వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కలావతి(గోల్డ్ డోనర్) శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అనే నినాదంతో వాకర్స్ క్లబ్బులు పనిచేస్తున్నాయని,వాకర్స్ క్లబ్బులు సమాజానికి పట్టుకొమ్మలని,క్లబ్బులు చేస్తున్న సేవలను కొనియాడారు. నూతన అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ మాట్లాడుతూ.. క్లబ్బులో సభ్యులందరునీ కలుపుకొని మంచి సేవా కార్యక్రమాలను చేతల్లో చేసిచూపిస్తానని అన్నారు.కార్యక్రమంలో వాకర్స్ ఉద్యమనాయకులు నాలుగెస్సల రాజు, ఎర్నాయుడు, పిన్నింటి సూర్యనారాయణ, జి.కృష్ణంరాజు, త్యాడ చిరంజీవి రావు, సి.హెచ్.మోహనరావు, శ్రీరామ్మూర్తి,ఆరికతోట తిరుపతిరావు, పప్పు విశ్వనాథం, బాలాజీ వాకర్స్ క్లబ్,తోషినీ వాల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాకర్స్ క్లబ్,శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్,అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్, ప్రగతి వాకర్స్ క్లబ్,ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్, నోబుల్ వాకర్స్ క్లబ్, ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులంతా హాజరయ్యారు.

చినభోగిలిలో టి హెచ్ ఆర్ పంపిణీ చేసిన ఐసీడీఎస్ పీడీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినభోగిలి గ్రామంలో టేక్ హెూం రేషన్ ను ఐసీడీఎస్ పీడీ ఎం ఎన్ రాణి శుక్రవారం పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది సమ్మెలో ఉన్న యదావిధిగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు టి హెచ్ ఆర్ పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు సూచనలు మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆమెతో పాటు బలిజిపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సి హెచ్ సుగుణ కుమారి,సూపర్వైజర్ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

తామరఖండి, బగ్గందొరవలసలో వీక్షిత్ భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని తామరఖండి, బగ్గందొరవలస గ్రామాల్లో శనివారం వీక్షిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పలుపథకాలను వివరించారు. వైద్య సేవలు గూర్చి, గ్యాస్ పథకం గూర్చి, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలు గూర్చి వివరించారు.వీక్షిత్ భారత్ కార్యక్రమంలో క్యాలెండర్లును ఆవిష్కరణ చేశారు.ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డీ కుమార్ వర్మ,సర్పంచులు మూడడ్ల వెంకట నాయుడు, అధికారి నారాయణ రావు, సెక్రెటరీలు పద్మావతి,శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది, పలు శాఖల ప్రతినిదులు పాల్గొన్నారు.

తెంటు జయప్రకాష్ కు ఘన నివాళి

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: మండలంలో అప్పటి తెర్లాం నియోజకవర్గ శాసనసభ్యులు తెంటు జయప్రకాష్ 16వ వర్ధంతి సందర్భంగా శనివారం బాడంగి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బేబినాయన మరియు బొబ్బిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెంటు.లక్ష్మంనాయుడు బొబ్బిలి నియోజకవర్గం స్థాయిలో గల తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలందరితో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

శ్రీరాముని సేవలో పాల్గొందాం రారండి...

విశాలాంధ్ర-మెంటాడ : అయోధ్య రామ మందిర్ నిర్మాణం పూర్తి యి ఈనెల22 నవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్క మానవాళి రాముని సేవలో పాల్గొని రాముని యొక్క ఆశీస్సులు పొందిన ధన్యులు కావాలని మండల కేంద్రమైన మెంటాడ పురవీధుల్లో సీతారాముడికి జై అంటూ నినాదాలు చేపట్టి ప్రతి ఇంటికి వచ్చిన అక్షింతలను పంచడం జరిగినది పురాణ ఇతిహాస గాదల నుండి శ్రీ రాముడు కీర్తి ప్రతిష్ట పొందిన గొప్ప వ్యక్తిని ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మెలగాలని చరిత్ర మనకు చెబుతుందని శ్రీరాముని భక్తి బృందం తెలియజేశారు శ్రీరాముని ఫోటోను ఆటోలో పెట్టి గ్రామ గ్రామాన తిరుగుతూ రామ్ భక్తి గాథలను వినిపించు సాగారు విగ్రహ ప్రతిష్ట రోజున దగ్గరలో గల శ్రీరాముని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరపాలని విశ్వహిందూ పరిషత్ మండల సభ్యులు కోరుచున్నారు ఈ కార్యక్రమంలో భక్తులుఅప్పి కొండసన్యాసిరావు నాగేశ్వరరావు రెడ్డి సన్యాసినాయుడు పోరిపిరెడ్డి శ్రీనివాసరావు బర్ల ఆదిలక్ష్మి భవాని పలు గ్రామాల చెందిన భక్తి బృందం పాల్గొన్నారు.

అట్టహాసంగా ఏఎంసి చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పూసపాటిరేగ/నెల్లిమర్ల: పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) చైర్‌పర్సన్ గా చిక్కాల అరుణకుమారి శనివారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. పూసపాటిరేగ మండల కేంద్రంలో ఉన్న ఏఎంసీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సమక్షంలో రిజిస్టర్లో సంతకం చేసి, పదవిని స్వీకరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో వేదికపై ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతో పాటు కొత్తగా డైరెక్టర్లుగా నియమితులైన వారు కూడా ప్రమాణ స్వీకారం గావించారు. ఏఎంసీ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన చిక్కాల అరుణకుమారిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మజ్జి శ్రీనివాసరావు, బడ్డుకొండ అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, వైస్ ఎంపీపీలు సారిక వైకుంఠం, పతివాడ సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా అరుణకుమారి, చిక్కాల సాంబశివరావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తమపై నమ్మకం ఉంచి, పదవిని అప్పగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్లు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాఫెడ్ డైరెక్టర్ కేవీ సూర్యనారాయణ రాజు, వైసీపీ మండలశాఖ అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, జిల్లా కార్యదర్శి గంటా సతీష్ పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో ప్రతిభకు పట్టాభిషేకం

విశాలాంధ్ర-భోగాపురం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన అవంతియన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు అవంతి ఇంజనీరింగ్, మానేజ్మెంట్ , ఫార్మసీ విభాగములలో పట్టభద్రులైన విద్యార్థిని, విద్యార్థులు హాజరైయ్యారు. అవంతి విద్యా సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి కాలేజీలో చదివి దేశ, విదేశాలలో ఉన్నత పదవులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు మంచి ఉద్యోగములు సాధించి మీ తల్లిదండ్రులకు చేయూతనివ్వాలని కోరారు. మీరు ఎప్పుడైనా, ఎక్కడైనా దేశం గురుంచి గాని, మీ తల్లిదండ్రులు గురుంచి గాని తక్కువచేసి మాట్లాడకూడదని ఉపదేశించారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం లను ఆదర్శంగా తీసుకొని మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ అఫ్ పోలీస్ డా.ఏ.రవిశంకర్, మాట్లాడుతూ మీ యువత ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, అలాగే రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువుగా మీ వయస్సులో ఉన్న వాళ్లే గురవుతున్నారు. కొద్దిగా జాగ్రత్త పాటించి మీ తల్లిదండ్రులకు బాధను కలిగించవద్దని హితువు పలికారు. అనంతరం అవంతి గ్రూప్ అఫ్ కాలేజీల నుండి పట్టభద్రులైన ఇంజినీరింగ్, మానేజ్మెంట్, ఫార్మసీ విభాగాలలో 800 మందికి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు, ప్రశంసా పత్రములు అలాగే 750 మందికి ఉద్యగనియామక పత్రములు ప్రధానం చేసారు. అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు, రజిత పతకాలు బహుకరించారు.ఈ కార్యక్రమములోఎస్.ఎస్.టి.ఎల్ డైరెక్టర్ డా.అబ్రహాం వరుగీసే, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్, కె.రామమోహన్ రావు,హెడ్-టేలెంట్ అక్విజిషన్, జింతే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, టి. సురేష్ కుమార్,బి.పి.ఎచ్.ఆర్.యూనిట్ మేనేజర్,ఎ. కృష్ణప్ప, అవంతి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎమ్. ప్రియాంక, వైస్ చైర్మన్ శివ నందీశ్, మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రావణ్ కుమార్ , ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, అవంతి, నర్సీపట్నం ప్రిన్సిపాల్ డా. సి.పి.వి.ఎస్.జె. మోహన్ రావు, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు, అవంతి గరివిడి ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్ , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎమ్.బి.వి. రాజు , డైరెక్టర్ రాఘవ రావు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సీతం వేదికగా వికసిత భారత్-2047

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మరియు విజయనగరం , జిల్లా నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో సీత%శీ% కళాశాల సమన్వయంతో మై భారత్ వికసితభారత్-2047 జిల్లా స్థాయి డిక్లమేషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజేఎన్టీయూ జీవీ, విజయనగరం, వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య , విచ్చేశారు. విద్యార్థులు వికసిత భారత్ లో పాల్గొని కొత్త ఆలోచనలను వ్యక్త పరచడం అభినందనీయం అన్నారు.వృత్తి విద్య నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎన్.గోవిందరావు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ యువత కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి అని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన లెండి కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.హరిబాబు విద్యార్థులను ఉద్దేశించి వికసితభారత్ విద్యార్థులకు ఒక మంచి అవకాశం అని దీనిని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు విద్యార్థులు క్రమశిక్షణ ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి రామమూర్తి నెహ్రూ యువ కెంద్రం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.వృధ్వి, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి డాక్టర్ ఎస్.వరూధిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.విజేతకు బహుమతులు అందజేశారు.

సీతంలో ఘనంగా ముగిసిన యూనిటీ 3డి గేమింగ్ కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గలసీతం ఇంజనీరింగ్ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రెండవ మూడవ సంవత్సరాల విద్యార్థులకు "యూనిటీ 3డి గేమింగ్" టూల్ మీద ఈనెల 2 వ తేదీ నుంచి 6 తేది వరకు కార్యశాల నిర్వహించారు.ఇందులో విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరచారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ తో అనుబంధించబడిన శిక్షకుడు ఎమ్ . సతీష్ ఈ కార్యక్రమాన్ని సులభతరం చేశారు,విద్యార్థులు అందరికి " గేమింగ్ టూల్ మీద చక్కగా తీర్చిదిద్ది కోడింగ్ కాంపిటీషన్ లో పాల్గొనేవిధంగా చేసి వారిలో ఆసక్తి పెంపొందించారు, విద్యార్థులు అనేక ఆటలను అభివృద్ధి చేశారు, ఈ యూనిటీ 3డి గేమింగ్ టూల్ గురించి విద్యార్థులు తమ అభిప్రాయాలు మరియు అనుభవాలను పంచుకున్నారు,కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ సీతం కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన శిక్షకుడు ఎమ. సతీష్ మాట్లాడుతూ యూనిటీ 3డి గేమింగ్ కోడింగ్ యూజర్ ఫ్రెండ్లీ ప్లాట్‌ఫారమ్ అని విద్యార్థులకు ఎంతో అవసరం అని, కాబట్టి విద్యార్థులు అందరూ కోడింగ్ మీద పట్టు సాధించాలని కోరారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమలు మరిన్ని నిర్వహిస్తామని, ప్రస్తుత డిజిటల్ గేమింగ్ మార్కెట్ 2028 నాటికి అమెరికా %వి% 3.1 బిలియన్ నుండి అమెరికా %వి% 7.5 బిలియన్లకు పెరుగుతుందని మరియు రిలయన్స్ పరిశ్రమలు కూడా ఈ మార్కెట్లోకి ప్రవేశించి, తద్వారా భారీ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ యూనిటీ గేమింగ్ కోడింగ్ వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి అని కోడింగ్ లో ప్రవీణ్యత సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జివేణుమాధవరావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

అంగన్వాడీ సమ్మె అణిచివేతకు ఎస్మా ప్రయోగించటం సిగ్గు చేటు

సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అంగన్వాడీల సమ్మె అణిచివేతకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఏస్మా ప్రయోగించటం సిగ్గు చేటని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ అన్నారు. 26వ రోజు శనివారం అంగన్వాడీ సమ్మె శిబిరం వద్ద రమణ మాట్లాడుతూ అంగన్వాడీలు శాంతియుతంగా నిరసనలు చేపడుతుంటే ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించమంటే జటిలం చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. అంగన్వాడీలను అత్యవసర సేవలు కింద తీసుకొస్తూ జీవో నెంబర్ రెండును జారీ చేసిందని, ఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలు నిషేధమని పేర్కొనటాన్ని ఎద్దేవాచేశారు. ఆనాడు ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి చివరికి ఆ ప్రభుత్వం ఏమయిందో నేటి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఉద్యమాల్ని అణచివేయాలని చూస్తే రేపు జరగబోయే ఎన్నికల్లో స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, నిరుద్యోగ యువతీ యువకులు మిమ్మలను గద్దించి ప్రజల మధ్య దోషిగా నిలబట్టవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఇలా విరుచుకుపడిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని, ఇప్పటికైనా అంగన్వాడి యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సానుకూలంగా వ్యవహరిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ అనుబంధ సంఘ అంగన్వాడి ప్రాజెక్ట్ లీడర్ డి శ్యామల, ఏ భూభారతి, వి హేమ, డి జగదీశ్వరి, ఏఐటీయూసీ నాయకులు రమణి, ఈ కార్యక్రమానికి వార్డ్ మెంబర్ చిప్పాడ శేషగిరి మద్దతు తెలిపారు.

మాట ఇచ్చారంటే అమలు చేయాల్సిందే..!

ఇప్పిలి అనంతం

విశాలాంధ్ర-చీపురుపల్లి : మండలం : పెదనడిపల్లి గ్రామం : చెప్పాడు అంటే చేస్తాడు, మాట ఇచ్చాడు అంటే అది అమలు చేసి తీరుతాడు మన అన్నా సీఎం జగన్మోహన్ రెడ్డి అని ఎంపీపీ ప్రతినిధి వైసీపీ మండల అధ్యక్షులు ఇప్పిలి అనంతరం అన్నారు. శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నిక ముందు ఇచ్చిన మాట దశలు వారిగా పెంచుతూ పెంక్షన్ ను ఈ నెల నుండి అవ్వా,తాత లకు, అక్క చెల్లమ్మ లకు 3 వేలు చొప్పున్న పెదనడిపల్లి గ్రామంలో పెంక్షన్ ను అందజేసిన ఎంపీపీ ప్రతినిధి, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు అనంతం అన్నారు. జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పెదనడిపల్లి సొసైటీ అధ్యక్షులు పిసిని శ్రీను, స్థానిక సర్పంచ్ పోలరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న 2024 జనవరి (ఈనెల) నుంచి ప్రతి అవ్వ తాత కళ్ళలో ఆనందం కోసం వైయస్సార్ పెన్షన్ కానుక 3000 రూపాయలు పంపిణీ చేస్తున్నం అన్నారు. సీఎం వైయస్ జగన్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయి. మా ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు ప్రజలను మోసం చేసినందుకు వివిధ కుట్రలు కుతంత్రాలు చేస్తాయని ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ప్రజలకు అండదండలు అందించి వారి బాగోవుల్లో చూసుకుంటున్న సీఎం జగన్ ని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు మాట్లాడుతూ సంక్రాంతికి ముందే అవ్వ తాతలకు పండుగ వచ్చిందని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ రేగానా ఆదినారాయణ, గడి రామానాయుడు, రామలింగాపురం సొసైటీ మాజీ అధ్యక్షులు రేవళ్ల సత్తిబాబు, చీపురుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ప్రభాత్ కుమార్, చీపురుపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ పింఛన్ కానుక వేలాదిగా జనం



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలో గల వెంకంపేట గ్రామంలో వైయస్సార్ పింఛను కానుక ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడమ తిప్పకుండా విడతల వారీగా 3 వేల రూపాయల వరకు పింఛను పెంచి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నాడు సంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2250 పింఛను పెంచి ప్రతి ఏడాది 250 రూపాయలు చొప్పున పెంచుకుంటూ పోతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు కేవలం పార్వతీపురం మండ లంలోనే పదివేల పైకులకు పింఛన్లు అందజేయడం జరిగిందని అన్నారు జనవరి నెలలోనే 200 కొత్త పింఛన్లు విడుదల తో పాటు పాత పింఛన్లకు 3000 ర ూ పా య ల ు పెంచుతూ రాష్ట్ర ప్రజలపై తనకున్న విశ్వ సనీయత ను గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారని అన్నారు రాష్ట్ర ప్రజలందరూ జగన్ గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని ఈరోజు ఈ సభా వేదిక వద్దకు వచ్చిన జనమే దానికి నిలువెత్తు సాక్ష్య మన్నారు ఈ కార్యక్రమంలో కొంతమంది లబ్ధిదారులు మాట్లాడుతూ మా కుటుంబాలలో వెలుగులు నింపిందని మా కుటుంబంలో పెద్ద కొడుకులా అహర్నిశలు కంటికి రెప్పలా కాపాడుతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి జీవితకాలం రుణపడి ఉంటామని మళ్లీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించి తీరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి సర్పంచ్లు ఎంపీటీసీలు స్థానిక నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పింఛను దారులకు జగనన్న కానుక

పింఛన్ పంపిణీలో డిప్యూటీ సీఎం రాజన్నదర

విశాలాంధ్ర-పాచిపెంట : పింఛిన్దారులకు జగనన్న సంక్రాంతి కానుకగా పింఛన్లు పెంచడం జరిగిందని అలాగే టీడీపీ మోసగాళ్ల మాయ మాటలకు మళ్లీ బలి కావద్దని డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండల కేంద్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బి.ప్రమీల అధ్యక్షతన శనివారం నూతనంగా మంజూ రైన, నూతనంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పింఛన్ల కోసం రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం దగ్గర పడి కాపు కాసే పరిస్థితి ఉండేది అన్నారు. కానీ ఈరోజు ఒకటో తేదీ తెల్లవారి ఐదు గంటలకే వాలం టీర్ మీ ఇంటి ముంగటికి వచ్చి ఆప్యాయతకి మిమ్మల్ని పలకరిం చి పింఛన్ అందిస్తున్నారన్నారు. పాచిపెంట మండలంలోని కేవలం 7091 మంది పింఛన్ లబ్ధిదారులకు నెలకు రెండు కోట్ల 13 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల, ఎంపీడీవో లక్ష్మీకాంత్ మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శులు పాచిపెంట వీరంనాయుడు,డోల బాబ్జి, దండి శ్రీనివాసరావు వైస్ ఎంపీపీలు కోరిపల్లి రవీంద్రనాథ్,మీసాల నారాయణ, స్థానిక ఎంపీటీసీ దండి ఏడుకొండలు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పింఛను డబ్బులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే సవెంకట చిన అప్పలనాయుడు

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రభుత్వం అందజేసే పింఛను డబ్బులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని కుటుంబ అవసరాలు తీర్చుకోవాలని బొబ్బిలి శాసనసభ్యులు వెంకట చినప్పలనాయుడు అన్నారు. శనివారము మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన పింఛన్లను మండల అధ్యక్షులు లక్ష్మ న రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేద ప్రజలు అభ్యున్నతికే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళల పనిచేస్తున్నారని అన్నారు. పేద ప్రజల కొరకు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే పని చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ డబ్బులు వెయ్యి రూపాయల మాత్రమే ఇచ్చేవారని ఈ ప్రభుత్వము 3 వేల రూపాయలు ఇవ్వడం చాలా గర్వకారణం అని అన్నారు. రైతు భరోసా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవన, పేదలకు ఇల్లు స్థలాలు, చేయూత, ఆసరా వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి న ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుందని అన్నారు. ఈ పథకాలన్నీ మరల అమలు కావాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే మీ అందరి ఉద్దేశం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలంటే శాసనసభ్యులుగా మరల నన్ను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సరస్వతి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, పలువురు వైసీపీ నాయకులు ఎంపీడీవో రమమణి తాసిల్దార్ సులోచన రాణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-వేపాడ : మండలం లోని పాటూరు సచివాలయంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి.మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ ప్రారంభించిన ఈ క్రికెట్ పోటీలలో పాటూరు, సోంపురం, బొద్దాం సచివాలయ పరిధిలో ఉన్న క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలో విజేతలైన వారు మండల స్థాయిలో నిర్వహించే ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని అందులో విజేతులైన క్రీడాకారులు నియోజకవర్గస్థాయిలో పాల్గొని గెలిచిన అభ్యర్థులను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపిస్తారన్నారు. ఈ క్రికెట్ పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కోట్యాడ రమణమూర్తి ఇఒపిఅర్డి ఉమా, క్రీడాకారులు పాల్గొన్నారు.

బీజెపి నాయకులు పల్లెల్లో ప్రచారం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల పలుగ్రామాలను బిజెపి సమన్వయకర్త సొండి సంజీవరావు సుడిగాలి పర్యటన చేస్తున్నారు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెదబొండపల్లి బందలుప్పి గ్రామాల్లో పర్యటించారు సంజీవరావు మాట్లాడుతూ ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు ప్రధానమంత్రి ఆవాస యోజన కింద ?1,80,000 ఇస్తున్నారని ప్రధానమంత్రి గ్రామ సడక్ లింక్ సిసి రోడ్లు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ పథకం కింద మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు సమస్య తీవ్రతన బట్టి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో గాని అంగన్వాడి సెంటర్లో పేరు నమోదు చేసుకుంటే 5000 రూపాయలు ఇస్తుందని ఇప్పుడు మనకు ఇస్తున్న రూపాయి కిలోబియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని. గ్రామాలలో చెత్తను శుభ్రం చేసే తిరుగుతున్న వాహనాలు. మరియు సిబ్బందికి స్వచ్ఛ్ భారత్ కింద వేతనాలు. సేకరించిన చెత్తను ఉంచే చెడ్డలను. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ద్వారా గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితంగా ఇవ్వడం. ఉపాధి హామీ పథకం కింద ప్రతి మనిషికి రోజుకి 257 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

పదో తేదీన టీడీపీ అధినేత చంద్రబాబు కార్యక్రమంకు పెద్దఎత్తున తరలిరండి

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 10న బొబ్బిలిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జ్ బోనెల విజయచంద్ర పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.టిడిపి జనసైన్యానికి సంక్రాంతి పండగ ముందే వచ్చేసిందన్నారు. తెలుగుదేశం పిలుస్తుంది రా.. కదలిరా...అన్న నినాదంతో ఈ నెల 10న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బొబ్బిలిలో బహిరంగ సభకు వస్తున్నట్లు తెలిపారు. సుమారు 2లక్షల 50 వేల మంది తరలి రానున్నారని చెప్పారు. మన నియోజకవర్గం నుండి టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున బొబ్బిలి తరలి రావాలని కోరారు.ఈకార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ పరిశీలకులు గోవిందరాజు, చోడవరం ఇంచార్జ్ బత్తుల తాతియ్య బాబు, రాష్ట్రా బిసి కన్వీనర్ మల్ల సురేంద్ర, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ లో శాంతి భద్రతలు ప్రశాంతం

విశాలాంధ్ర-వంగర :డివిజన్ లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చీపురుపల్లి డిఎస్పీ ఏ.శ్రీనివాసచక్రవర్తి అన్నారు. శనివారం ఆయన వంగర పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంత్రి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తనపని తను చేసుకు పోతుందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి మెలసి ఉండాలని కోరారు. శాంతి సామరస్యలను కాపాడాలని తెలిపారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడదామని సిబ్బందికి సూచించారు. ఎక్కడోజరిగిన సంబంధం లేని సంఘటనలై స్పందించ వద్దని తెలిపారు. ప్రజలు కలిసి మెలిసి ఉండాలని అన్నారు. లో శాంతి భద్రతలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు.రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టు కొని,గతంలో శాంతి భద్రతలకు విఘతం కలిగిన టువంటి గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలనిఆయన రాజాం రూరల్ సీఐ , వంగర పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.మండలంలో లక్ష్మింపేట, అరసాడ,మద్దువలస, నంగాం,శివ్వాం,వీవీ అర్ పేట, శ్రీహరిపురం అర్ అండ్ కాలనీ తదితర గ్రామాల్లో ఎన్నికల్లో ప్రత్యేక ప్రొటెక్షన్ పెట్ట నున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట రాజాం రూరల్ సీఐ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

మంచినీటి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్సీ రఘురాజు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండల కేంద్రం సుందరయ్య కాలనీలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.50 లక్షలతో చేపట్టిన మంచినీటి సదుపాయం కల్పించే పనులు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన మంచినీటి సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సి రాకోటి దారగిరి, వార్డు మెంబర్లు బార్సే, సూరిబాబు, నాయకులు అర్జున్, పొట్నూరు నాయుడు, సతీష్, సూరి అప్పారావు, వెంకటరమణ, వాకాడ రమణ పాల్గొన్నారు.

ఎస్.కోట అన్న క్యాంటీన్ నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పేదలి ఆకలిని తీర్చడమే లక్ష్యంతో శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట, పుణ్యగిరి రోడ్డులో మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, కోళ్ల పైడితల్లమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నిర్విరామముగా శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో కొనసాగుతుంది. మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి 157వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా శనివారం మధ్యాహ్నం వచ్చిన 300 మంది పేదవారికి ఉచితంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, జడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, బోనంగి జ్యోతి, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ ఇంచార్జ్ అనకాపల్లి చెల్లయ్య, ధర్మవరం గ్రామ సర్పంచ్ గాలి సన్యాసయ్య, యూనిట్ ఇంచార్జ్ లు లగుడు తిరుపతి, గొంప దుర్గా ఉమేష్, తిమిడి గ్రామ ఉప సర్పంచ్ బర్ల స్వామినాయుడు, బూత్ కన్వీనర్లు రొంగలి రమణ, మునగపాక అప్పారావు, సిండికేట్ సుబ్బారావు, గోపి, బుత్తల సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగకి విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సంక్రాంతికి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సి.హెచ్ అప్పలనారాయణ తెలిపారు శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భముగా విజయనగరం జిల్లా కేంద్రం నుండి హైదరాబాదు మరియు విజయవాడ ప్రత్యేక సర్వీసులు సాధారణ చార్జీలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 10,11,12 తేదీల్లో ఈ సర్వీసులు నడపడం జరుగుతుందన్నారు. ఈ సర్వీసులకు www.apsrtconline.in వెబ్సైట్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకొనే సదుపాయం కలదన్నారు.ప్రయాణీకులు రెండు వైపులా ఒకే సారి టిక్కెట్టు బుక్ చేసుకొన్నయెడల వారికి రెండువైపులా చార్జీలో .10% రాయితీ ఇవ్వబడునని,సంక్రాంతి పండుగ సందర్భముగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రయాణీకుల అవసరాలకు అనుగుణముగా సాదారణ చార్జీలతో పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం మరియు కోట రూట్లలో ప్రయాణికులు రద్దీకి అనుగుణముగా ప్రత్యేక బస్సులు వేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశమును ప్రయాణీకులు అందరు సద్వినియోగము చేసుకొని ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. సేవలను వినియోగించుకోవలసినదిగా కోరుతున్నామన్నారు.

క్రీడలు, క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : క్రీడలు, క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు 28 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిన ఇండోర్ స్టేడియంను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అందిస్తున్న సహకారం వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు పతకాలను సొంతం చేసుకుంటున్నారన్నారు. అలాగే నగర క్రీడాకారులు కూడా ఈ మధ్యకాలంలో అనేక జాతీయస్థాయి పతకాలను పొందారని చెప్పారు. క్రీడలను ప్రోత్సహించడం ద్వారా ప్రతిభ గల క్రీడాకారులు ఉద్భవిస్తున్నారని అన్నారు. ఇండోర్ స్టేడియం లో అభివృద్ధి పనులు చేపట్టామని దీంతో క్రీడాకారులకు సౌకర్యవంతమైన సదుపాయాలు లభించినట్లు అయిందన్నారు. శాసనమండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు క్రీడలు పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా చేశారన్నారు. నగరంలో క్రీడలకు అందుతున్న ప్రోత్సాహం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, జోనల్ ఇన్చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, కుసంబచ్చన్, ఎంకెబి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు షూరిటీ

విశాలాంధ్ర - సీతంపేట : మండలం పెదరామ పంచాయతీ పరిధిలో గల గ్రామలలో పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని సూపర్ 6 అంశాలును వివరిస్తూ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు గారేనని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో పరిపాలన సక్రమమార్గంలో ఉండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా మళ్లీ రావాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సవర తోట మొఖలింగం,మండల ప్రధాన కార్యదర్శి బిడ్డిక అప్పారావు,యూనిట్ ఇంచార్జ్ గేదెల కాంతారావు,బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ రంగనాథం, సర్పంచ్ బిడ్డిక నిలయ్య, ఐటీడీపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇమరక పవన్, భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారకర్త తోయిక సంధ్యారాణి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట సుధ, మూటక భరత్ రాజ్,మండంగి కుమార్,బిడ్డిక విశ్వనాథం, పువ్వుల భాస్కర్ రావు, బిడ్డిక మోహన్ రావు, సవర అడ్డయి, రామకృష్ణ, మురళి చంటి మరియు పెదరామ పంచాయతీ ప్రజలు మండల ముఖ్య నాయుకులు పాల్గొన్నారు.

శ్రీరాముని సేవలో పాల్గొందాం రారండి

విశాలాంధ్ర - మెంటాడ : అయోధ్య రామ మందిర్ నిర్మాణం పూర్తి యి ఈనెల22 నవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్క మానవాళి రాముని సేవలో పాల్గొని రాముని యొక్క ఆశీస్సులు పొందిన ధన్యులు కావాలని మండల కేంద్రమైన మెంటాడ పురవీధుల్లో సీతారాముడికి జై అంటూ నినాదాలు చేపట్టి ప్రతి ఇంటికి వచ్చిన అక్షింతలను పంచడం జరిగినది పురాణ ఇతిహాస గాదల నుండి శ్రీ రాముడు కీర్తి ప్రతిష్ట పొందిన గొప్ప వ్యక్తిని ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మెలగాలని చరిత్ర మనకు చెబుతుందని శ్రీరాముని భక్తి బృందం తెలియజేశారు శ్రీరాముని ఫోటోను ఆటోలో పెట్టి గ్రామ గ్రామాన తిరుగుతూ రామ్ భక్తి గాథలను వినిపించు సాగారు విగ్రహ ప్రతిష్ట రోజున దగ్గరలో గల శ్రీరాముని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరపాలని విశ్వహిందూ పరిషత్ మండల సభ్యులు కోరుచున్నారు ఈ కార్యక్రమంలో భక్తులుఅప్పి కొండసన్యాసిరావు నాగేశ్వరరావు రెడ్డి సన్యాసినాయుడు పోరిపిరెడ్డి శ్రీనివాసరావు బర్ల ఆదిలక్ష్మి భవాని పలు గ్రామాల చెందిన భక్తి బృందం పాల్గొన్నారు.

సర్వం కొలిపోయిన వారికీ అండగా వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - చీపురుపల్లి : గ్రామములో శుక్రవారము రాత్రి బిల్లాన భద్రయ్య పురిఇల్లు పూర్తిగా కాలి దహనము అయిపోయింది. ఇల్లు కాలి పోయిన వ్యక్తి చాలా పేదరి కములో ఉన్నటి వంటి వారు ఈ విషయం తెలుసుకొని ఈ రోజు గత్సలవలస గ్రామముకి వెళ్లి చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి మరియు జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసరావు పరామర్శించి వారికి కావలసిన నిత్యావసర వస్తువులు బియ్యం కిరాణ సామానులు కూరగాయలు, వంటపాత్రలు, స్టీల్ సామానులు అందజేశారు. చీపురుపల్లి తహసీల్దార్ సురేష్ ఒక ఇయ్యం కట్ట అందజేశారు భాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన నష్ట పరిహారము వచ్చేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ ప్రతినిధి జమ్ము సునీల్, ఎంపీటీసీ ప్రతినిధి తవుడు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు రేవళ్ళ సత్తిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిమ్మలా అప్పన్న, పిసిని మహేష్, సంకుపాలెం అప్పలనాయుడు, చీపురుపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్స్ ప్రభాత్ కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - కురుపాం : కురుపాంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా చేపడుతున్న నిత్యవసర సరుకులు పంపిణీని మన్యంజిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా పంపిణీ జరుగుతున్న సరకులు, కొలతలు, లబ్ధిదారులకు ప్రతీ నెల పంపిణీ తీరు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 31లోగా ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలి

మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న హౌసింగ్ ఇల్ల లబ్ధిదారులు ఈ నెల 31 లోగా ఇల్లు నిర్మాణాలు పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని పాటూరు పాటూరు సచివాలయంలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ లేఅవుట్లో ఇల్లు నిర్మా ణాలు జనవరి 31లోపు పూర్తిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇల్లు నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారుల ఇళ్లలను రద్దీపంచడం జరుగు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్డి ఉమా, హౌసింగ్ అప్పలనాయుడు, ఏపీఓ ఆదిలక్ష్మి, ఏపిఎం రొంగలి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి సంధ్య, మండల స్థాయి అధికారులు, పాటూరు ఉప సర్పంచ్ కొట్యాడ రమణమూర్తి, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మా ఇల్లుకు ఉపాధి హామీ బిల్లులు పడలేదు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మండలంలోగల రావికోన పంచాయతీ వెంగమాంబపురం (పిట్టల వలస) గ్రామంలో సుమారు 8 గవర్నమెంట్ ఇల్లు కట్టామని వాటికి ఉపాధి హామీ బిల్లు పడలేదని గ్రామస్తులు గోదారి. సింహాచలం. అన్నారు 50 వేల రూపాయలు రెండు విడతలుగా వేస్తామన్నారు కానీ ఇంతవరకు బిల్లు డబ్బులు రాలేదు హౌసింగ్ ఏఈ కి ఫీల్డ్ అసిస్టెంట్కి ఎన్నిసార్లు అడిగినా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్ల పంపిణీలో మహిళ సర్పంచ్‌కు అవమానం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని పాటూరు గ్రామంలో నూతనంగా పెంచిన పింఛన్లు పంపిణీలో అధికార పార్టీ నాయకులు జులుం ప్రదర్శించారు. పాటూరు గ్రామ సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి ప్రతిపక్ష పార్టీకి చెందినవారు కావడంతో సచివాలయంలో సర్పంచ్ ఉన్నప్పటికీ అధికార పార్టీ నేతలు సూచనలు ఆదేశాల మేరకు గ్రామ వాలంటీర్లు వైకాపా పార్టీ నాయకులు సచివాలయం కన్వీనర్ సారాజ్యంలో పింఛన్లను పంపిణీ చేస్తూ సర్పంచ్ హక్కులను కాల రాస్తున్నారని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఇందుకు శనివారం పాటూరు గ్రామ సచివాలయం పరిధిలో చోటు చేసుకున్న సంఘటననే ఉదాహరణగా చెప్పుకోవచ్చును.ఇక్కడ గ్రామ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ వర్గీయురాలు కావడంతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకు గ్రామ వాలంటీర్లు సచివాలయ కన్వీనర్ ద్వారపూడి గంగు నాయుడు సారద్యంలో పింఛన్లను పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలో సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శులు ఉన్నా వీరిని పక్కనపెట్టి, మహిళనని చిన్న చూపు చూస్తూ సచివాలయంలో గ్రామ వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయడం దారుణమని గ్రామ సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ కొట్యాడ రమణమూర్తి,వార్డు సభ్యులు తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల పంపిణీ విషయమై మండల పంచాయతీ విస్తరణాధికారి ఉమా దృష్టికి తీసుకుని వెళ్ళగా, సర్పంచ్ సచివాలయ కన్వీనర్ల సమక్షంలో పింఛలను పంపిణీ చేయాలని సూచించడం దారుణమని సర్పంచ్,ఉప సర్పంచ్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటమి పాలైన వ్యక్తితో సచివాలయ పరిధిలో పింఛన్లను పంపిణీ చేయించడం పంచాయతీ పాలకమండలి హక్కులు హరించడమేనని అలాగే మహిళా సర్పంచును కించపరచడమే అంటూ గ్రామ సర్పంచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి,మండల సర్పంచ్ల సంఘం దృష్టికి తీసుకువెళ్తామని సర్పంచ్,ఉప సర్పంచ్లు విలేకరులకు తెలిపారు.ఎన్నికల సంఘం పంచాయతీ కింద నిర్వహించిన ఎన్నికల్లో చట్టపరకారం గెలిచిన పంచాయతీ సర్పంచ్, పాలకమండలికి పింఛన్లు పంపిణీ చేసే అధికారం లేదా కేవలం అధికార పార్టీకి చెందిన వారితో పింఛన్లు పంపిణీ చేయడం తప్పు కాదా అంటూ ప్రశ్నలు గుప్పిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు సచివాలయం ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేసిన గ్రామ వాలంటీర్లపై తక్షణమే చర్యలు చేపట్టి సర్పంచ్ పంచాయతీ పాలకమండలి హక్కులను కాపాడాలని మహిళా సర్పంచ్ కొట్యాడ వెంకట లక్ష్మి డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అధికారం ఉందని నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ విధులకు, హక్కులకు భంగం కలిగిస్తే క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉంటే మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గి బాబు పాటూరు పంచాయతీ పాలనలో వేలు పెట్టి పింఛన్ల పంపిణీకి సూచనలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అంటే చట్టప్రకారం మండల ఎన్నికల్లో ప్రజలతో ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షుడు కాదని కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాత్రమేనని ఇది జగ్గుబాబు గుర్తించుకోవాలని పాటూరు గ్రామ ఉపసర్పంచ్ కొట్యాడ రమణమూర్తి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి హితవు పలికారు.

జగన్ సినిమా అయిపోయింది..ఇక గెలిచే సీన్ లేదు"

- టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో ఆదరణ పొందాయి

- నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : జగన్ సినిమా అయిపోయింది..రానున్న ఎన్నికల్లో గెలిచే సీన్ లేదు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయితీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో ఆదరణ పొందాయని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి తెలిపారు.శృంగవరపుకోట మండల కేంద్రంలోని అన్న క్యాంటీన్ వద్ద నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, స్థానిక నాయకులతో కలిసి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాడు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలి రా..! అంటూ ఇచ్చిన పిలుపుకు యావత్ ఆంధ్రావని జేజేలు కొట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ నినాదంతోనే దూసుకెళ్లేలా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కార్యాచరణ రూపొందించారని అన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 29వ తేదీ వరకూ మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబునాయుడు పర్యటించి, బహిరంగ సభలు నిర్వహించనున్నారని తెలియజేశారు. జనవరి 10వ తేదీన బొబ్బిలిలో జరగబోయే రా..కదలి రా..! బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రా కదిలి రా.. అనే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్య పరచాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాల్గున్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని సైకో పాలన నుండి కాపాడేందుకు ప్రతిఒక్కరూ కదలి రావాలని సూచించారు. కులం పేరుతో జగన్ మోహన్ రెడ్డి ప్రజలను ప్రాంతాల వారీగా విడగొట్టి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలనే అత్యాశతో చూస్తున్నాడని, దీనికి తగిన బుద్ధి చెప్పే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ అన్ని వర్గాల వారికీ కూడా భద్రత లేకుండా పోయిందని తెలిపారు. రాష్ట్రములో ప్రభుత్వ, ప్రయివేటు భూములు అని తేడా లేకుండా పిల్ల సైకోలు భూ కబ్జాలు చేస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. వీటినంటిని సరి చేయాలంటే తప్పకుండా చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కావలసిందేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు ద్వారా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు ద్వారా ఏడాదికి ఒక్క కుటుంబానికి లక్షన్నర లబ్ధి జరుగుతుంది. ఐదేళ్లకు ఒక్క కుటుంబానికి మొత్తం 6 లక్షల రూపాయలు లబ్ధి జరుగుతుందని వెల్లడించారు. అలాగే తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతివృత్తులకు ఆదరణ పథకం ద్వారా 90% రాయితీపై పరికరాలు అందజేయడం జరిగిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి చేసిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం బీసీలకు ఏమి చేసిందని బీసీ సాధికార యాత్ర చేపడతారని ఆమె మండిపడ్డారు. పేదలను ఆర్థికంగా దెబ్బతీసి, కరెంట్ ఛార్జీలు, సామాన్య ప్రజలు సైతం నిత్యావసర సరుకులను కొనికోవడానికి వీలులేకుండా రేట్లను పెంచి, ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న జగన్ మోహన్ రెడ్డి సినిమా అయిపోయిందని, ఇక గెలిచే అవకాశం లేదని, ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయితీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో రాష్ట్రంలోని సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టించి స్వాహా చేయడంలో జగన్ రెడ్డికి తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదని అన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, జడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, బోనంగి జ్యోతి, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ ఇంఛార్జ్ అనకాపల్లి చెల్లయ్య, ధర్మవరం గ్రామ సర్పంచ్ గాలి సన్యాసయ్య, యూనిట్ ఇంఛార్జ్ గొంప దుర్గా ఉమేష్, తిమిడి గ్రామ ఉప సర్పంచ్ బర్ల స్వామినాయుడు, బూత్ కన్వీనర్లు రొంగలి రమణ,మునగపాక అప్పారావు, గోపి, బుత్తల సన్యాసిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేమలి అప్పారావునాయుడు అందించిన సేవలు మరువ రానివి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విధి నిర్వహణలో దివంగత వేమలి అప్పారావు నాయుడు అందించిన సేవలు మరువ రానివని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి అన్నారు. వేమలి అప్పారావు నాయుడు ఈ మధ్య గుండెపోటుతో మరణించారు. దీంతో ఆయన సంస్మరణ సభను కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. అప్పారావు నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి, సహ ఉద్యోగులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి అందరిలో మంచి పేరును వేమలి అప్పారావు నాయుడు సొంతం చేసుకున్నారన్నారు. చిన్న వయసులోనే అకాల మరణం చెందడం అందరినీ బాధించిందని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, సలీం రాజు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా-జనసేన ప్రభుత్వంతోనే పేదల జీవితాల్లో వెలుగులు

బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం-జనసేన ప్రభుత్వంతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఎస్.కోటలోని రామ్ నగర్, పందిరప్పన్న జంక్షన్లో లిరాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ కార్యమక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొంప క్రిష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రతి ఇంటికీ క్రిష్ణ స్వయంగా వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి బాగోగులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పరిష్కారం కాని సమస్యలను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో తప్పక పరిష్కారం అవుతాయని అన్నారు. ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయడానికి, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలైన మహాశక్తి:'తల్లికి వందనం' పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15,000, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500, 'దీపం' పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, "ఇంటింటికీ మంచి నీరు" పథకం కింద ప్రతి ఇంటికీ రక్షిత త్రాగునీటి సరఫరా, 20 లక్షల మంది యువతకు ఉపాధి యునగళం నిధి నుంచి నెలకు 3000/- రూపాయలు, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులను చేసే విధంగా ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం పన్ను భవిష్యత్తు కి షూరిటీ, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ),ఆడారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), కోరుకొండ శ్రీను (వని మాజీ సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), ఇందుకూరి శ్రీనిరాజు (రాజిపేట సీనియర్ నాయుకులు) వర్మ రాజు (రాజిపేట సీనియర్ నాయుకులు) యలమంచిలి అక్కునాయుడు(ఎస్.కోట సీనియర్ నాయుకులు) బొబ్బిలి శ్రీను (కృష్ణాపురం సీనియర్ నాయుకులు), శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్లతో పండగ వాతావరణం

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు రూ.3 వేలు పెంచడంతో లబ్ధిదారుల్లో పండుగ వాతావరణం నెలకొందని సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు అన్నారు. శనివారం సోంపురం సచివాలయం పరిధిలో ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణతో కలిసి పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పరుగులను ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అలాగే పింఛ న్లు పెంచడంతో వచ్చే సంక్రాంతికి పండ గకు ఇబ్బందులు తొలుగాయని అవ్వ తాతలు మోములో చిరునవ్వులు కనిపిస్తు న్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాస రావు పంచాయతీ కార్యదర్శి టి. కన్నంనాయుడు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పాఠశాల రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం : మండలం లో పాములవలస ఎలిమెంటరీ స్కూల్ లో మంథలీ రికార్డు ల పరిశీలనలో భాగంగా శనివారం కాగాం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న హెచ్ ఎం పెద్దింటి. అప్పలనాయుడు రికార్డులు పరిశీలించారు. అక్కడ ఉన్న విద్యార్థులకు సక్రమంగా మధ్యాహ్నం భోజనం కానీ, చదువులో కానీ రికార్డు ల పరిశీలనలో పనితీరు బాగుంది అని అన్నారు. తన తో పాటు స్థానిక హెచ్ ఎం డి. రామ్మోహన్, బత్తిన సురేష్ పాల్గొన్నారు.